Regd. No. H. ND. 28 | 12 పేజీలు 75 పైసలు | 3-9-1982 శుక్రవారం

Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టైట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
దస్తావేజులు, మార్కుల లిస్టులు ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో డయాగ్రాములకు కాపీలు తీసియివ్వబడును.
Rtn. డి. సి. హరిబాబు,
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
Phone : 3649

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 53 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 35

రామా స్టీల్ ట్రేడర్స్
[హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు]
సిమ్లా హోటల్‌వద్ద-నెల్లూరు-3
ఫోను: 5717, 5108, రెసి: 4214
మావద్ద టార్‌స్టీల్ రౌండ్లు, యాంగ్లర్లు, పట్టాలు మరియు అన్ని రకముల ఇనుప సామానులు హోల్‌సేల్‌గా సరసమైన ధరలకు లభించును. వెంటనే సంప్రదించండి.

# 'అమ్మ' మనసులో ఏముందో

రాష్ట్ర రాజకీయాలలో ఏమి జరగనున్నది? నాయకత్వం మారుతుందా? మంత్రివర్గంలో మార్పులు మాత్రమే జరుగుతాయా? రాష్ట్ర నాయకత్వం, పి. సి. సి. నాయకత్వం రెండూ మారుతాయా?

ఈ ప్రశ్నలు ఇప్పుడు కాంగ్రెసు ఐ వాదులను వేధిస్తున్నాయి. అసెంబ్లీ సమావేశాలు ముగియగానే పెద్ద యెత్తున కాని వెళ్ళాడు. రాష్ట్ర రాజకీయభవిష్యత్తు ఏ విధంగా ఉండాలో పలువురి అభిప్రాయాలను ఆయన సేకరించినట్లు తెలిసింది. వెంకట్రామ్‌ను తొలగిస్తే మంచి జరుగుతుందా? అపకారం జరుగుతుందా అన్నవిషయంపైన, తెలుగుదేశం పార్టీ ప్రభావంపైనా ప్రధానంగా ఆయన అభిప్రాయ సేకరణ జరిపినట్లు తెలిసింది. రాజేశ్వర్ హైదరాబాదు పర్యటన అనంతరం

కేంద్రమంత్రి ప్రణబ్ ముఖర్జీ ఆయనను పిలిపినట్లు చెబుతున్నారు. ఆయన విజయభాస్కరరెడ్డిని కేంద్రమంత్రి వర్గంలో మార్పుల సందర్భంగా ఢిల్లీ పిలిపినట్లు ఒక వదంతి బయలుదేరింది. పెండేకంటి వెంకటసుబ్బయ్య స్థానంలో ఆయనను కేంద్రంలోకి తీసుకోవచ్చునన్నది ఈ వదంతి సారాంశం. వీటికి ఆధారం ఏమిటో తెలియదు.

టర్ల భవిష్యత్తు గురించి ఆలోచనలు సాగిస్తున్నారు. అసెంబ్లీ లాబీలలో పలుగురు లెజిస్లేటర్లు ఒకచోట చేరితే ఇదే ఆలోచన జరుగుతున్నది ఎంతమందికి తిరిగి పార్టీ టిక్కెట్లు లభిస్తాయో. ఎంతమంది తిరిగి ఎన్నిక కాగలరో వారు తమలోతాము అంచనాలు వేసుకుంటున్నారు. ఆయా పార్టీలలోని గ్రూపులు, తమ ప్రత్యర్థి వర్గానికి చెందినవారు ఓడిపోవడం ఖాయ

లాది జనం రావడంపై తర్జన భర్జనలు సాగుతున్నాయి. తెలుగుదేశం పార్టీతో పోటీ జరిగితే ఫలితం ఎలావుంటుందన్న విషయమై ఆవారి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి వీరి చర్చలలో ఒక్కవిషయం మాత్రం స్పష్టమవుతున్నది. కాంగ్రెసు ఐ పార్టీకి ఈసారి ఎన్నికలలో ప్రధాన ప్రత్యర్థి తెలుగుదేశమని వీరు అంగీకరిస్తున్నారు 1978తో పోలిస్తే కాంగ్రెసు ఐ పార్టీకి ఈసారి 5 నుంచి 10 శాతం ఓట్లు తగ్గిపోతాయని, పార్టీ పలుకుబడి ప్రజలలో బాగాతగ్గిపోయిందన్న అభిప్రాయంకూడా వీరిలో వ్యక్తమవుతుంది తెలుగుదేశం నుంచి ఎదురవుతున్న సవాలుకు తోడుగా సమితి అధ్య

# అంతు తెలియని అయోమయం!

హైదరాబాదు లేఖ

మార్పులు జరుగుతాయన్న పూహాగానం కొంతకాలంగా సాగుతున్నది. అటువంటి భయమే ముఖ్యమంత్రి భవనం వెంకట్రామ్‌కు,ఆయన అనుచరులకుకూడా పట్టుకున్నది. ఆయన అసలే జాగ్రత్త మనిషి. ప్రస్తుత అనిశ్చిత వాతావరణంలో ఆయన మరింతగా జాగ్రత్తగా మెలుగుతున్నారు.

వారంరోజుల క్రితం, నాయకత్వం మార్పు తథ్యమన్న వాతావరణం కనిపించింది. ఢిల్లీలో కేంద్రనాయకులు ఈ అంశంపై సంప్రదింపులు జరిపారు; అభిప్రాయ సేకరణ జరిపారు. కేంద్ర గూఢచారి విభాగం అధిపతి టి. వి. రాజేశ్వర్ హైదరాబాదు వచ్చి రెండురోజులుండి పలువురు సీనియర్ మంత్రులను కలుసు

తరంకూడా నాయకత్వం మార్పు ఖాయమనే వదంతులు కొనసాగాయి.

ముఖ్యమంత్రి పదవికి అభ్యర్థులుగా పేర్కొనబడుతున్న రెవిన్యూ మంత్రి జనార్దనరెడ్డి ఢిల్లీ వెళ్ళాడు. ఆయన రెండురోజులు ఢిల్లీలో వుండగా, విద్యుచ్ఛక్తి శాఖామంత్రుల సమావేశంలో పాల్గొనడంతోపాటు కేంద్ర నాయకులను కలుసుకున్నారుకూడా. మరొక అభ్యర్థిగా చెప్పబడుతున్న విజయభాస్కరరెడ్డి కేంద్రనాయకుల పిలుపుపై శనివారంనాడు ఢిల్లీ వెళ్ళినట్లు చెబుతున్నారు.

మొత్తంమీద ఒక అనిశ్చిత వాతావరణం ఏర్పడిపోయింది. ఎన్నికలముందు ఏర్పడిన ఈ వాతావరణం కాంగ్రెస్ (ఐ) పార్టీలో అయోమయ స్థితిని కల్పించింది. ఎన్నికలు సమీపిస్తుండడంవల్లనే లెజిస్లే

## పి. వి. వైఖరి ఏమిటి?

అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత నాయకత్వంమార్పు తప్పదనేమాట వినవస్తున్నా, కాగల ముఖ్యమంత్రి ఎవరన్నది ఇంకా ఎవరి ఊహకూ అందటంలేదు. ఐతే ఒక్కటిమాత్రం ఖాయం- కాబోయే ముఖ్యమంత్రి ఎవరన్నది పి. వి. నరసింహారావు వైఖరిని బట్టి వుంటుంది. పి. వి. వైఖరి ఏమిటి అంటే, ఆయనకు తప్ప మరెవరికీ అంతు తెలియడంలేదు. జనార్దనరెడ్డి, విజయభాస్కరరెడ్డి పేర్లు వ్యాప్తిలో వున్నాయి. ఐతే వీరిద్దరిలో ఎవర్ని పి. వి. అభిమానించి అందలమెక్కిస్తాడన్నది ఊహాకందని విషయంగా వుంది. విజయభాస్కరరెడ్డి కేంద్రంలో మంత్రి కాగలడనే వదంతివుంది. అదే జరిగితే, జనార్ధనరెడ్డి ముఖ్య

-కొరవ 7 పేజీలో

టర్లు తమ భవిష్యత్తు గురించి వ్యథచెందుతున్నారు. అసెంబ్లీ సమావేశాలు 7 తేదీ దాకా కొనసాగుతాయి. ఆ తర్వాతకూడా మరి ఒకటి రెండు రోజులు జరుగుతాయో, నిరవధికంగా వాయిదా పడతాయో తెలియదు. కాని ఇదే చివరి అసెంబ్లీ సమావేశమన్న అభిప్రాయంతో లెజిస్లే

మని చెబుతున్నారు.

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు సభకు లక్ష

షుల ముప్పును గురించికూడా పలువురు కాంగ్రెసు ఐ లెజిస్లేటర్లు బాధపడిపోతు

—కొరవ 7 పేజీలో

రాశి సిమెంటు
నాణ్యతకు - తూకానికి
మన్నికకు నమ్మకమైనది
ఇప్పుడు భవన నిర్మాణానికి
విరివిగా వాడబడుచున్నది.
అథరైజ్డు స్టాకిస్టు :
దేవరాయ ఏజెన్సీస్
16/1018, పొగతోట (కె.వి.ఆర్. పెట్రోల్ బంకు దగ్గర)
నెల్లూరు - 524 001
ఫోన్ : 4343

Junior Inter ENGLISH & GROUP classes from 10-9-82.
I Year B. Com., classes from 15-9-82
ఏ విద్యార్హత లేకపోయినా B. A., B. Com., కు Appear కావచ్చు.
అడ్మిషన్స్ ప్రారంభమయ్యాయి
S. S. C., English Medium క్లాసులు ప్రారంభమయ్యాయి.
Estd: 1970 | Phone: 4843
RAJU TUTORIALS
Opp. Fish Market, Big Bazaar,
NELLORE - 524 001
గమనిక: Junior & Senior Inter ENGLISH Essays & Annotations రెడీ అయ్యాయి.
M. S. RAJU, M. A. (LITT.) Correspondent | K. P. RAJU Principal

# బాగోపాఖ్యానం

అనంతంగా అది వక్యాత రహితంగా సాగిపోతున్న అవినీతి పురాణంలో లెక్కలేనన్ని ఉపాఖ్యానాలు. దేని ఘనత దానిదే. దేని ప్రత్యేకత దానిదే! వాటిలో ఇప్పుడు జరుగుతున్నది 'బాగోపాఖ్యానం'.

బాగారెడ్డి గ్రోప్ అని ఒక్కమాటలో ముఖ్యమంత్రి వెంకట్రామ్ ఈ ఉపాఖ్యానానికి వ్యాసి గానకం పలికితే పలకవచ్చుగానీ ఇది ఆయన ప్రభుత్వంమీద విర్రీపైనవేశాక, మొత్తం ప్రజారంగం మీద పూసిన మరకలను. చేసిన మచ్చనుమాత్రం ఎవరూ చెరపలేరు; ప్రజల మనస్సుల్లో అలుముకున్న అనుమానపు నిప్పుటీకట్లనెవరూ తొలగించలేరు.

బాగారెడ్డిగారికి సిమెంటు కుంభకోణంతో సంబంధంవుందా లేదా అన్నదటుంచండి. అసలు ఇటువంటి వివాదం తలెత్తినప్పుడు, అధికారంలో వున్నవారిమీద యిటువంటి ఆరోపణ వచ్చినప్పుడు, ఇందులోని నిజానిజాలేమిటో తెలుసుకునేహక్కు ప్రజలకుంది.

బిల్డర్స్ అసోసియేషన్‌కు దాదాపు పదిహేడులక్షల సిమెంటు కేటాయింపులో మంత్రి బాగారెడ్డికి సంబంధం వుందన్న ఆరోపణ వచ్చింది; దానిమీద వాదోపవాదాలు జరిగాయి. అందులోని నిజానిజాలు పూర్తిగా తేలకముందే అప్పుడే కొత్త ఆరోపణ వచ్చింది. బిల్డర్స్ అసోసియేషన్‌వారు సిమెంట్ మంజూరుచేయమని కోరుతూ రాసుకున్న జాబుమీద బాగారెడ్డిగారు సిఫారసు చేసినట్టు వెల్లడయింది. 1981 ఆగష్టు 18 తేదీనాటి ఆ జాబు పత్రికల్లో వెలువడిందికూడా! దానిమీద ఐదువందల టన్నుల సిమెంటు మంజూరుచేశారని ప్రతిపక్షాలారోపించాయి. అతే బాగారెడ్డిగారు మాత్రం ఈ జాబుకు, సిమెంటు మంజూరుకు ఏసంబంధమూలేదని అంటున్నారు; తామే పాపమూ ఎరుగనని పదేపదే చెప్తున్నారు.

మరి ఇందులోని నిజం తేల్చాల్సిందెవరు? దోషం ఎవరిదో నిర్ణయించాల్సిందెవరు? తీర్పు చెప్పాల్సిందెవరు?

ఆ జాబుకు, బిల్డర్స్ అసోసియేషన్‌కు ప్రత్యేకంగా కేటాయించిన సిమెంట్‌కు ఎటువంటి సంబంధమూ లేదని; అవి రెండూ వేర్వేరు లావాదేవీలని ముఖ్యమంత్రి ప్రకటించారు. అంటే, తన ప్రభుత్వంమీద, తన మంత్రివర్గ సహచరుడిమీద వచ్చిన ఆరోపణపై ముఖ్యమంత్రే తీర్పు యిచ్చారన్నమాట! ఎంత సమంజసంగా వుందో చూడండి!

బాగారెడ్డిగారిమీద వచ్చిన ఆరోపణలోని వాస్తవాలను నిష్పాక్షికంగా నిర్ధారించడంగా తేల్చాల్సింది. తీర్పు యివ్వవలసింది న్యాయవిచారణ సంఘమేకాని, ముఖ్యమంత్రిగారు. ఏ మంత్రిమీద ఇటువంటి తీవ్రమైన ఆరోపణలు వచ్చినప్పుడు, వాటి వాస్తవికతలను తేల్చడంపోయి, సర్దిపెట్టడానికి మసిబూసి మారేడుకాయచేయడానికి అధికారంలో వున్నవారు ప్రయత్నిస్తున్నారు.

బాగారెడ్డిగారిలో ఏదో సమాచారం తెలుసుకోవాలి. న్యాయవిచారణను ముఖ్యమంత్రి ఎందుకు అంగీకరించకూడదు; ఆయన నిజాయితీని నిర్ధారించడంగా ఎందుకు నిరూపించకూడదు అనే ప్రశ్న-లేదా సవాల్‌కు-ముఖ్యమంత్రి అన్నకు యివ్వగల సమాధానమేమీ లేదు.

ఈ సిమెంటు కుంభకోణం ఒక్కటే కాదు; ఇప్పటి ప్రభుత్వమంతా కుంభకోణమయంగానే ఉంది. ఒకమంత్రిమీద కుగ్గురాళ్ళగనుల ఆరోపణ, మరోకమంత్రిమీద కాలేజి దానివల్ల స్వాహా ఆరోపణ, మరికొందరు మంత్రులమీద భూములు ఆక్రమించుకున్నట్టు ఆరోపణ - ఇంకా ఎన్నో, ఎన్నెన్నో! ఇన్ని ఆరోపణలవస్తున్నా, మంత్రులు, ముఖ్యమంత్రి తాము నీతికి నిజాయితీకి మారుపేరు అనుమానాలకు అతీతులమన్నట్టు వ్యవహరిస్తున్నారు; అన్ని ఆరోపణలను 'వాళ్ళకి కర్మం' చేసుకొని పోయిగా తేల్చుతున్నారు!

కడకు గ్రామలకైనా తాము సమాధానం చెప్పుకోవలసిన రోజొకటున్నందని తెలుసుకొన్న వ్యూహమకూడా ఈ పాలకులు కోల్పోతున్నారా అనిపిస్తుంది!

○

# ఎవరికోసం ఈ సహకార సంఘాలు?

రైతుల రుణపరపతి పెంపదానికి ఏర్పడిన సహకారసంఘాలను అధికార్లు పీల్చి పిప్పిచేస్తున్నారు. అప్పు యిచ్చే దగ్గరనుంచి తిరిగిచెల్లించేదాకా ప్రతిచోటా అధికారులు దబాయింపు మరీ మామూళ్ళు వసూలుచేస్తున్నారు. సొసైటీ ను తమ జేబుసంస్థలుగా భావించి బినామీ అప్పులతోపంపిణీ సాగిస్తే ఏదిక్కులేదు-కాని, సక్రమంగావడిపే అధ్యక్షులుమాత్రం అధికారుల ఆగ్రహం వలిగిపోతున్నారు. ఇప్పుడే. బినామీ వ్యవహారం తప్పదు; ఇవ్వకుంటే సొసైటీని బ్రతకనివ్వరు.

అసలు రుణవిధానమే బాగా లేదు. క్రెడిట్ లిమిట్ వచ్చేవరకు సొసైటీ అప్పులివ్వడానికిలేదు. అది వచ్చేసరికి పంటకు అదను తప్పిపోతుంది దీనివల్ల ముందుగా అప్పుతీర్పవిరైతు. తిరిగిరాక, పంట సకాలంలో వేసుకోలేకపోతున్నారు. అంటే అప్పుకోట్టకమే ఒక తప్పుతున్న దన్నమాట. ఇదొక్కటేకాదు. ప్రవేశరుసుమని, షేరుధనమని, రకరకాల ఖర్చులు కూడా పెరిగిపోతున్నాయి. ఇది చాలనట్లు, కొత్తసభ్యులు రుణానికి అనర్హులని ఒక రూలట- ఇదెక్కడిరూలో అర్థంకాదు. కొత్తసభ్యులు రైతులు కాకుండా పోతారా? అప్పుదొరకనప్పుడు సొసైటీలో చేరడమెందుకు- అదేదైనా క్లర్కు. కాలక్షేపం చేయడానికి?

రకరకాల విధానాలతో, ఉత్తర్వులతో సహకారసంఘాలను నిరుపయోగం చేస్తున్నారు. ఉపయోగం లేనప్పుడు, ఇవి వుండిమాత్రం ఏమిటి ప్రయోజనం?

ఎలిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి
గుండవోలు

## ఆత్మకూరు ఆస్పత్రిలో మందులేలేవు!

ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఏ రోగానికి మందులు లేవు. డాక్టర్లు మాత్రం దండిగావున్నారు. ఈ ఆస్పత్రికి మందులేరేవో, లేక వచ్చినవి వరికి రావడంలేదో, ఇంకేదైనా కారణమో తెలియదుగాని, నీళ్ళకోసం వెళ్ళినవారందరికీ మూరెడుపొడుగు మందులచీటీలు రాసి చేతులో పెడ్తున్నారు. ఇంతమాత్రానికి ధర్మాస్పత్రికి పోవడమెందుకు-సైరేటు డాక్టర్లదగ్గరకుపోతే పోలేదా?

ఆత్మకూరు —ఒకరోగి.


## జనవాణి


## స్మశానానికి దిక్కులేదు!

నెల్లూరు మునిసిపాలిటీ తొలుతనుంచి దర్గామిట్ట వాసులమీద సవతితల్లి ప్రేమే చూపుతున్నది. 1969 వరకు దర్గామిట్ట తల్లు అన్యక్తాలిమ్మున్నారు; ఇన్ను కర్తవ్యారు పంచాయతీపాలనలో కొన్నేండ్లు గ్రగ్గిరా ఇటీవల మునిసిపాలిటీలో కలిసిపోయాయి ప్రాంతాలు, కానీ, ఇంటిపన్ను

—తరువాత 12 పేజీలో


మీరు మమ్మల్ని వీడిపోయి
నేటికి ఆరు సంవత్సరాలు నిండినా

# మీ దివ్యస్మృతులు

మా మనస్సీమలలో
చిరంజ్యోతులై వెలుగుతూనే ఉన్నాయి.
మీ దరహాస చంద్రికలు
మా జీవితాలలో
వెలుగురేఖలు నింపుతూనే ఉన్నాయి.

# ఆల్తూరు రామరెడ్డిగారి

పవిత్రాత్మకిదే మా కర్పూర నీరాజనం

- బంధుమిత్రులు.



తే 9-9-82 ది

ఆరవ వర్ధంతి

## అమెరికాలో హృద్రోగ నిపుణుడుగా స్థిరపడిన నెల్లూరీయుడు

విదేశాలలోవున్న నెల్లూరీయులలో చాలామంది వారివారి రంగాలలో ప్రసిద్ధులుగా ఉన్నారు. ముఖ్యంగా డాక్టర్లు-తమతమ స్పెషాలిటీల్లో మంచి పేరు, దాంతో పాటు డబ్బు సంపాదించుకొని స్థిరపడుతున్నారు. అటువంటి నెల్లూరు డాక్టర్లలో శ్రీ వేమిరెడ్డి దశరథ రామిరెడ్డి ఒకరు. ఆయన పదేళ్ళక్రితం పైచదువుల కోసం అమెరికా వెళ్ళి, ఆతర్వాత అక్కడే హృద్రోగనిపుణుడుగా స్థిరపడిపోయారు.



దశరథరామిరెడ్డి మత్తుకూరు పెద్ద రైతు శ్రీ కోటారెడ్డి కుమారుడు; సర్వజనప్రియుడు వ్యక్తిగా కలవకూరు వెంకటరెడ్డి (వి.వి.ఆర్.) అల్లుడు దశరథ రామిరెడ్డి 1969 లో గుంటూరు మెడికల్ కాలేజిలో ఎం.బి.బి.ఎస్. పట్టా పొందారు. రెండేళ్ళగడిచినతర్వాత ఆయన 1971 డిసెంబరులో అమెరికాకు వెళ్ళి, అక్కడహృద్రోగంలో ఎం.డి. చేశారు. కొన్నాళ్ళు సెటాకెట్‌లోని ఒక ప్రభుత్వఆస్పత్రిలో పనిచేసిన తర్వాత, అమెరికన్ బోర్డ్ ఆఫ్ ఇంటర్నల్ మెడిసిన్‌లో డిప్లొమా పొంది, కార్డియో వాస్క్యులర్ వ్యాధులలో ప్రత్యేకంగా ప్రాక్టీసు చేసుకోవడానికి అనుమతి పొందారు. ఇప్పుడు లాస్‌ఏంజిల్స్ నగరానికి సమీపంగా, లాస్ బానోస్ (Los Banos) పట్టణంలో ప్రైవేట్ నర్సింగ్ హోమ్ నడుపుతున్నారు.

### ఏ దేశమేగినా

ఆయనకు అక్కడే స్థిరపడిపోవాలనే కోర్కె. రెండేళ్ళకొకసారిమాత్రం నెల్లూరు వచ్చి ఆయనవారినందర్నీ చూసి వెళ్తుంటారు.

దశరథరామిరెడ్డికి 1970 లో పెళ్ళయింది; ముగ్గురు కుమార్తెలు. భార్య శ్రీమతి సౌందర్య వి.వి.ఆర్. కుమార్తె. వీరు అమెరికాలో సొంత ఇల్లు కట్టుకొన్నారు. ప్రాక్టీసు బాగుంది; మంచి ఆదాయంతో ఆనందంగా గడుపుతున్నారు.

# ఇక గఫర్‌ఖానే గట్టెక్కించాలి!

**ఆఫ్గానిస్తాన్‌పై రష్యా సైనిక ఆక్రమణను ఇండియా అంగీకరించలేదు- మన ప్రధాని పల్కిన ఈ వాక్యం అమెరికన్లకు ఆనందం కల్గించవచ్చును గాని ఆక్రమణను తొలగించడానికి పనికిరాదు- అందుకనుగుణమైనచర్య లేకపోతే.**

★ ★ చుండి జగన్నాథం ★ ★

అట్టిచర్యకు, లోగడ మన ఫ్రాంటియర్ గాంధి అని ప్రసిద్ధికెక్కిన ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ పూనుకుంటున్నాడని వింటున్నాము. ఈ వార్త నిరాధారమైనది కాదని విశ్వసించుదుముగాక!

అన్నివిధాల ఆఫ్ఘన్ స్వాతంత్ర్యాన్ని తిరిగి నెలకొల్పడానికి ఆయనే సమర్థుడు. జాతిరీత్యా ఖాన్‌జాతివారు ఆఫ్ఘనీవారికి ఆప్తులు. పాక్‌వారి దూకుడును ఎదిరించి ఖాన్‌జాతివారు నిర్భయానికి వారెంతగానో తోడ్పడినారు. ఎప్పటికయినా, ఖాన్‌జాతివారు (వారికి సమీపానవున్న బలూచీలు) ఆఫ్గానిస్తాన్ రాజ్యంలో చేరిపోదలచుకుంటే, మనం అభ్యంతర పెట్టనక్కరలేదు. గఫర్‌ఖాన్ పాపాలకు ఆశ్రయమివ్వ. ఆరోగ్యాన్ని రక్షించారు ఆఫ్గను 'స్వదేశి' నైన పాకిస్తానులోకి ప్రవేశిస్తే, కారాగారంలోకి తక్షణం త్రోసివేసేవారు. 'స్వదేశి' అని ఎందుకంటున్నామంటే, దేశవిభజనకు ఆయన అంగీకరించలేదు. అఖండభారతమే ఆయన దేశం.

పాక్ రాజ్యాన్ని పాశ్చాత్యులు, అమెరికను అభిమానించేవాడుగనక, ఆరాజ్యం వల్ల విపరీతమైనబాధను అనుభవించిన గఫర్‌ఖాన్‌పట్ల సహజంగా రష్యనులకు సానుభూతివుండేది. కమ్యూనిస్టులు [illegible]. తమలోతాము కలహించుకుని రక్తం ఏరులుగా పారించుకునేంత వరకు, ఆఫ్గనిస్థానులో ఏ రాజ్యమైనా సోవియట్ రష్యారాజ్యానికి అనుకూలంగానే వుండేది.

కమ్యూనిస్టుల రాకతో (రాజ్యంలోకి) రెండువిక్కులు వచ్చినవి. ఒకటి- ఇస్లామిక్‌ధోరణి. ఎర్రటి ధోరణి వహించిన జీవనం చేయలేనందున ఇస్లామ్ పోకడను రూపుమాపాలని ఎర్రటివారు గట్టిగా పూనుకున్నారు. ఇది గొప్ప పొరపాటు. క్షంతవ్యంగాని తప్పిదం. ఆఫ్గనిస్థాన్‌లోని ఇస్లామిక్ పోకడకు ఇతర ముస్లిం రాజ్యాల ఇస్లామిక్ పోకడలకు సంబంధం లేదు. భారత స్వాతంత్ర్య సమరంలో భారతీయ ముస్లిం ప్రజానీకం విశేషంగా పాల్గొనకపోయినప్పటికీ (ఫ్రాంటియర్‌ను మినహాయిస్తే), ఆఫ్ఘన్ దేశీయులు ఆ పనిని హృదయపూర్వకంగా బలపరచినవారు. ఇప్పుడు ఇరాన్‌లో పరిపాలించే ఇస్లామిక్ పీఠవాదం ఆఫ్ఘన్ ప్రజలలో లేకుండెను. కాని, ఎర్రటివారు ఆఫ్గన్ ఇస్లామిక్ ధోరణిని నిర్మూలించవలెనని పూనుకొన్న తర్వాత, ఇరాన్ సానుభూతి ఆఫ్గాన్ తిరుగుబాటుదారులకు లభ్యమైనది. ఒకరి చేయిదోశ ఒకటైనది. అలే ఇందులోని సుగుణం ఏమంటే రష్యా తనకు ఇరాన్ స్నేహం నాలుగుకాలాలపాటు దక్కవలెనంటే ఆఫ్గన్ తిరుగుబాటును పూర్తిగా అణచివేసి, ఎర్రటివారు-వారికి అభిమానులైనవారి రాజ్యం మాత్రమే ఆఫ్ఘన్ పీఠంలో ఖాయంగా వుండే యత్నాన్ని రష్యా విరమించుకోవలెను.

అటువంటప్పుడు గఫర్‌ఖాన్ వంటి మాన్యునిద్వారా దేశభక్తులైన, రష్యా రాజ్యంపట్ల సద్భావం కలిగినవారి రాజ్యాన్ని స్థాపించుకొని, తన సైనిక బృందాలను సోవియట్ రాజ్యము తరలించగలదు. ఈ సందర్భంలో, సంక్షోభం ఆఫ్గనిస్థానులో ఆరంభమైన రోజుల్లో, పిల్లల్లో ఎవరిని అడిగినా, 'ఎర్రటివారికి ఆధిక్యం దేశంలోవస్తే రానీయండి - కాని రష్యన్లెందుకు?' అని సమాధానమిచ్చేవారు.

ఆఫ్గాన్ ఎర్రటివారు తమ యిల్లు చక్కబెట్టుకుంటేనే ఘనకార్యం సాధించినట్లు. ఆ తర్వాత మెల్లిగా రాజ్యంలో భాగానికి రావచ్చును. ఇప్పుడధికారంలో వుండే బబ్రాక్ కార్మాల్ ఎర్రటివారిలో పరముడైనవాడు. ఈయనబృందం మొట్టమొదటనే గద్దెయెక్కినప్పుడే ఎట్లావుండేది? ఇప్పుడు కూడా రష్యన్ల మనిషిగా చిత్రించబడుతున్నారు.

బబ్రాక్ బృందాన్ని రష్యా ఆదరించడం కొంతవరకు. మరోకొన్నాళ్ళవరకు సంగతి ఏమైనదో తెలియదు. కాని, ఈ 'గుర్తింపు'తో ఆఫ్గాన్ దేశభక్తులు సంతృప్తిచెందరు

—తరువాత 11వ పేజీలో

బజాజ్ కంపెనీవారి

ఫ్యాన్లు, వాటర్ ఫిల్టర్లు వాటర్ హీటర్లు, ఐరన్ బాక్సులు ట్యూబ్ లైట్లు. బల్బులు సరసమైన ధరలకు లభించును

ఒకపర్యాయము విచ్చేయండి

అథరైజ్డ్ డీలర్లు

శివనాథ అండ్ కంపెనీ

ట్రంకురోడ్డు - నెల్లూరు.

ఫోన్ : 3792

## టెండరు నోటీసు

ఆర్. సి. నెం. 59/82 — 30-8-82

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిత్యావసర వస్తువుల సంస్థ తరపున నెల్లూరు జిల్లా ఆత్మకూరు, గూడూరు, వాకాడు, సూళ్ళూరుపేట, నాయుడుపేట, ఉదయగిరి, నెల్లూరు తాలూకా కేంద్రములనుండి ఆయాతాలూకాలలోని గ్రామములకు నిత్యావసర వస్తువులను చేరవేయుటకు ప్రత్యేక సీల్డు టెండర్లు 6-9-82 తేది మధ్యాహ్నం 12 గంటలలోగా కోరబడుచున్నవి. టెండరుఫారములను రూ. 5-00లు చెల్లించి జిల్లా సప్లయి ఆఫీసరు మరియు జిల్లా మేనేజరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిత్యావసర వస్తువుల సంస్థ లిమిటెడ్ వారివద్దనుండి ఆఫీసు పనివేళ సమయములో పొందవచ్చును.

టి. సి. పాండురంగం
జాయింటు కలెక్టరు మరియు
ఎగ్జిక్యూటివ్ డైరక్టరు, ఆంధ్రప్రదేశ్
నిత్యావసర వస్తువుల సంస్థ, నెల్లూరు

శుభాకాంక్షలు

9-9-1982 తేది గురువారం

మా ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా

మా ఖాతాదారులకు అభిమానులకు

హృదయపూర్వక శుభాకాంక్షలు.

మీకు కావలసిన అన్నిరకముల ఫ్యాన్లు, గ్రైండర్లు, రిఫ్రిజిరేటర్స్ మిక్సర్లు, ఐరన్ బాక్సులు, వాషింగ్ మెషీన్లు, వాటర్ ఫిల్టర్లు, వాటర్ హీటర్లు, ఎయిర్‌కూలర్స్, మొదలగు అన్నిరకముల ఎలక్ట్రికల్ సామానులు సరసమైన ధరలకు లభించును.



-ఒకపర్యాయము విచ్చేయండి-

శివనాథ & కంపెనీ

ట్రంకురోడ్డు : : నెల్లూరు

ఫోన్ : 3792

# విరాట పర్వంలో విద్యామంత్రి

"ఉత్తరకుమారా! ఇక నీ వంతు" అన్నారు ధర్మనందనుడు ఉన్నట్లుండి ... వెళ్ళారా కర్తవు!

**మాటకచేరి**

విరాటరాజు కొలువులో ఒక్క సంవత్సరం మారువేషంలో అజ్ఞాతవాసం చేసి, కీచకవధ, ఉత్తరగోగ్రహణం వగైరా తిక్కరకుర్లర గొడవలన్నీ ... పూర్తి కాగానే ... సర్దుకొని ఇంద్రప్రస్థ ప్రయాణం ... అన్నాళ్ళూ విరాటరాజు ... తిన్నారుకదా. వెళ్ళేముందు అందరికీ వందనాలు చెప్పుకోవడంతోపాటు, ముమ్మందు రాబోయే కురుక్షేత్ర సంగ్రామంలో వీరందరి అవసరం వుండొచ్చుగనుక, అందరి పేర్లనే మప్పికచేసుకొంటూ, తలా ఒక కానుకకూడా పంచిపెట్టడం మంచిదని శ్రీకృష్ణభగవానుడు ధర్మరాజుకు చెప్పాడు. రేపు ప్రయాణమనగా విరాటరాజు కొలువులో ఏర్పాటైన వీడ్కోలు సభలో ధర్మరాజు వరసగా ఒక్కొక్కరికి పేరుపేరునా కానుకలందజేస్తున్నాడు.

"మేమీ కానుకలు గీనుకలు పుచ్చుకోం" అన్నాడు ఉత్తర కుమారుడు గంభీరంగా! అందరూ ఆశ్చర్యపోయారు!

"ఏరింకేం కావాలో అడుగుదాయనా" అన్నాడు విరాటరాజు.

"మాకో వరం కావాలి".

ధర్మరాజు శ్రీకృష్ణునివైపు చూశారు- కాన్కలైతేమాని, వరాలైతేమాని అన్నట్టు!

"ఏం వరం కావాలో కోరుకో ఉత్తర కుమారా!" అన్నాడు కృష్ణుడు పిల్లన గ్రోవిని మురారంగా ఊదుతూ.

"మాకు కలియుగం సందర్శించాలని

—కొరవ 11 పేజీలో

అన్నిచోట్లా బుజువు కాబడిన మోటర్ స్టార్టరును ఎంచుకోండి

ఎల్ & టి ఎమ్ కె 1 డి ఓ ఎల్ స్టార్టర్. ఈ స్టార్టరు ఎన్నో, క్లిష్టమైన పరిస్థితులలోనూ, పరిశ్రమలలోనూ బాగా పనిచేసేదిగా బుజువైంది. ఇది భారతదేశంలో అత్యధికంగా కోరబడుతున్న స్టార్టరు. ఎల్ & టి టైప్ ఎమ్ కె 1 డి ఓ ఎల్ స్టార్టరు 7.5 హె. పి. గల మోటర్లదాకా సరిపడుతుంది. 15 హెచ్. పి. మోటర్లకు సరిపోయే స్టార్టర్లు కూడా దొరుకుతాయి.



తయారు చేయువారు: లార్సెన్ & టూబ్రో లిమిటెడ్

ఆథరైజ్డ్ స్టాకిస్టు:
రామకృష్ణా ఇంజనీరింగ్ కంపెనీ
మెసనరీ ఎలక్ట్రికల్స్ & హార్డ్‌వేర్ డీలర్స్, న్యూ టాకీస్ ఎదురుగా, నెల్లూరు 524001

సింహాపురి బస్ ఓనర్స్ అసోసియేషన్
నెల్లూరు

సర్వసభ్య సమావేశము

10-9-82 తేది శుక్రవారం మన అసోసియేషన్ సర్వసభ్య సమావేశం. కోదండ నగర్ (ఆర్. టి. సి. బస్టాండు వెనుక) సాయంకాలం 5 గంటలకు జరుపబడును. కావున బస్సు యజమానులు అందరు ఈ క్రింద కనుపరచిన సమస్యలను పరిష్కరించుటకుగాను హాజరుకావలసినదిగా కోరడమయినది.

1) ప్రస్తుతం ప్రయివేటు బస్సు యజమానులు ఎదుర్కొను చున్నటువంటి క్లిష్టసమస్యలను చర్చించి ప్రభుత్వమునకు తెలియచేయుట

2) బస్సు బాడీ విషయములపై చర్చించుటకొరకు

పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి
ప్రెసిడెంటు

టి. వెంకారెడ్డి
సెక్రటరి

# నిమ్మను బాగా పోషిస్తే చెట్టుకు ఐదువేల కాయలు

డాక్టర్ కె. మురళీధరన్
డి. తిమ్మారెడ్డి

మన జిల్లాలో దాదాపు 15 వేల ఎకరాలలో నిమ్మతోటలసాగు జరుగుతూంది. ఇది ఎక్కువగా గూడూరు, పొదలకూరు, రాపూరు, ఆత్మకూరు, ఉదయగిరి, ప్రాంతాలలో కేంద్రీకృతమైవున్నాయి. ఇక్కడ నేలలు నిమ్మసాగుకు అనుకూలమైనవి.

మన జిల్లాలో నిమ్మతోటల పోషణం పెరిగేకొలదీ సమస్యలుకూడా పెరుగుతున్నాయి కదా. తెగుళ్ళు కీటక సమస్యలు వీటిలో ముఖ్యమైనవైతే, పోషక పదార్థాలలోపం మరీ ప్రాముఖ్యమైనది. ఈ లోపంవల్ల కొన్నితోటలలో ఒక చెట్టు రెండువేలకాయలు కాస్తే, అదేజాతిచెట్టు ఇంకొక తోటలో వందకాయల దిగుబడి కూడా యివ్వలేకపోతున్నది.

నిమ్మచెట్లు పోషకపదార్థాల లోపాన్ని తట్టుకోలేవు. వీటిని నివారించలేకపోతే, రైతు శ్రమకుతగిన ఫలితం దక్కదు. ఈ లోపాన్ని నివారిస్తే ఒక్క చెట్టునుంచి ఐదు వేలకాయల దిగుబడి పొందవచ్చు.

పోషక పదార్థాలు ప్రధానంగా రెండు రకాలు. నత్రజని భాస్వరం, పొటాష వంటివి స్థూల పోషక పదార్థాలు, కాల్షియం, సల్ఫర్, జింక్, మాంగనీస్, మెగ్నీషియం, రాగి, ఇనుము వగైరాలు సూక్ష్మపోషక పదార్థాలు. నిమ్మచెట్లకు స్థూలపోషక పదార్థాలెంతో సూక్ష్మ పోషక పదార్థాలుకూడా అంతే అవసరం. ఏది లోపించినా, చెట్టు పెరుగుదలకు అంతరాయం తప్పదు.

ఈ లోపాన్ని ఎరువులద్వారా నివారించవచ్చు. ఇతే ఎరువులలోనూ రెండు రకాలు- సేంద్రియపుటెరువులు, రసాయనిక ఎరువులు. సేంద్రియపుటెరువులు భూమి భౌతికగుణాన్ని మంచిస్థితిలో పెట్టి భూమిలో సేంద్రియ పదార్థాలను తగ్గకుండా పరిమోతాదులో వుంచుతాయి ముఖ్యంగా. సేంద్రియపుటెరువులు లేకుండా రసాయనిక ఎరువులు వేస్తే, సూక్ష్మ పోషక పదార్థాలు ఎక్కువగాలోపిస్తాయి. ఈ లోపాలు ముఖ్యంగా తేలికనేలలలో, ఆమ్లాలు ఎక్కువగావున్న నేలలలో క్షీణత ఎక్కువగా వచ్చినసేలల్లో కూడా జాస్తిగా కన్పిస్తాయి. వీటి పరిశోధనకై జాతీయ నిమ్మ అభివృద్ధి పథకం (National Citrus Improvement Scheme, ICAR) క్రింద చాలాకృషి జరిగింది; మంచిఫలితాలుకూడా పొందినారు. నిమ్మతోటలలో పశువుల ఎరువు, కంపోస్టు, ఆముదపుపిండి, వేపపిండి వగైరాలు వాడితే పోషకపదార్థాలలోపం తగ్గుతుంది.

పోషకపదార్థాలు లోపిస్తే చెట్లలో కలిగే మార్పులు ఇలావుంటాయి.

**నత్రజని (Nitrogen)**

దీనిలోపంవల్ల చెటకొమ్మలు పెరగవు; మొక్క పెరుగుదలకూడా తగ్గుతుంది. ఆకులు ఆకుపచ్చరంగు కోల్పోయి, పసుపురంగుకు తిరుగుతాయి. కాయల సైజు, కాపుకూడా తగ్గుతాయి. కాయలు త్వరగా పండురాలుతాయి.

**భాస్వరం (Phosphorus)**

ఇది లోపిస్తే కొమ్మలు ... హీనంగా వుంటుంది. పూత ఎక్కువగా కాస్తుంది. ఆకులు ముదరకముందే రాలిపోతాయి. చెట్టులో ఆకుపచ్చరంగు తగ్గుతుంది. కాయలు ఆకారం సరిగావుండదు; కాయ మెత్తగావుండి పండు మధ్యలో గుల్లగా ఏర్పడుతుంది.

**పొటాష్షియం**

దీనికొరతవల్ల ఆకులు మెలికలు, వంకర్లు తిరుగుతాయి. ఆకుల మీద పసుపురంగు మచ్చలు ఏర్పడతాయి. ఈ నీలరంగు కోల్పోతాయి కాయనాణ్యత తగ్గుతుంది.

**కాల్షియం**

ఇది లోపించినా ఆకులఈనెలు రంగు కోల్పోయి, అంచులు పసుపురంగు తిరుగుతాయి. మొక్క గిడసబారిపోతుంది. ఆకు పరిమాణం తగ్గుతుంది; రాలిపోతాయి కూడా! నెల్లూరుజిల్లాలో అక్కడక్కడా కాల్షియం ఎక్కువగా వుండడంకూడా కన్పించింది. ఇది జాస్తయినా, మొక్క ఎదగదు. కాల్షియం ఎక్కువైన నేలలలో ఇప్పటికైనా ... వాడాలి.

**గంధకం (Sulphur)**

—కొరవ 8 పేజీలో

ఏమను కొంటున్నావ్! నేను ఓ పెద్ద పెయింటరు నవుతా!!




ఇండియాలో అత్యధిక శక్తిగల డిటర్జెంట్ బట్టలసబ్బు

# నిజమైన శతదినోత్సవం అంటే ఏమిటి..?

ఎనిమిది కేంద్రాల్లో నూరురోజులు విజయవంతంగా ప్రదర్శింపబడిన 'నాలుగు స్తంభాలాట' శతదినోత్సవం ఆగస్టు 22 తేదీ సాయంకాలం శంకర్‌దాస్ కళా ఆరంగంలో జరిగింది.

శతదినోత్సవం 'రజనీమద్రి'లాగానే వుంది. విశాఖజిల్లా బి ఎన్ రాజు అధ్యక్షత వ క్రిష్ణ, విజయనిర్మల మొదలైనవారు మాట్లాడారు. ఎల్. వి. ప్రసాద్

## నాలుగు స్తంభాలాట నూరురోజుల పండుగలో నలుగురాడినమాట

ముఖ్య అతిథిగావచ్చి, అనారోగ్యంవల్ల కొద్దిసేపు మాట్లాడివెళ్ళారు.

'నాలుగు స్తంభాలాట శతదినోత్సవం చూస్తుంటే నాకు 'తేనెమనసులు' రోజులు గుర్తుకొస్తున్నాయి' అన్నాడు కృష్ణ. 'ఈరోజు దర్శకులు పాట చిత్రీకరణకు డ్యాన్సుమాస్టర్‌ను తీయమని ఫైట్సు స్టంట్ మాస్టర్‌ను తీయమని పంపుతూన్న రోజుల్లో జంధ్యాల అన్నీ తనే దగ్గరుండి చూసుకోవటంప్రశంసించదగ్గది' అన్నాడు కృష్ణ.

'ఇది నిజమైన సక్సెస్‌ఫుల్ చిత్రం నిజంగా శతదినోత్సవం చేసుకుంటున్న చిత్రం' అన్నారు విజయనిర్మల దీన్ని గురించి ఎన్నైనా విమర్శలు చేయొచ్చు మరి!

వందనసమర్పణచేసిన నిర్మాత కృష్ణం రాజు చెప్పిన నాలుగుమాటలు వినదగ్గవి "నేను ఇంతకుముందు విజయవంతమైన చిత్రాన్ని తీసినా, వరుసగా రెండుచిత్రాలు ఆర్థికంగా నష్టపోవడంతో మళ్ళీ చిత్రాన్ని తీయగలనా అనిపించింది. జంధ్యాల దర్శకత్వాన 'నాలుగు స్తంభాలాట' చిత్రాన్ని తీయాలనుకుని మా డిస్ట్రిబ్యూటర్ అన్నపూర్ణ ఫిలింస్ కృష్ణప్రసాద్ గారికి చెప్పాను. ఆయన నాకు కొండంత ధైర్యాన్నిచ్చారు. ఆయన అనుకోకపోతే నేనీచిత్రాన్ని తీయగలవాడినేకాదు. ఒక వేళ ఈ చిత్రంకూడా దెబ్బతింటే కృష్ణంరాజు ఇంటికి పోవలసిందేనన్నవారూ వున్నారు. ఇంటికి పోయేవాణ్ణికాదు-ఇక్కడి బంగాళాఖాతానికి వెళ్లేవాణ్ని! కాని ఆ పరిస్థితి రాలేదు."

ఎల్. వి. ప్రసాద్‌ను గురించి మాట్లాడుతూ "ఆయన ఇట్లో ఏ పారిపోయి బొంబాయిచేరి సినిమారంగంలోని అన్ని శాఖల్లో పనిచేసి ఈనాడు ఈ స్థితికి వచ్చిన

—తరువాయి 11 పేజీలో

## చిరంజీవి పుట్టినరోజులో యమకింకరుడు!

నెల్లూరీయుడు, వర్ధమాన హీరో చిరంజీవి 27 వ జన్మదినోత్సవం ఆగస్టు 22 తేదిన గిండీరోడ్‌లో ఆయన నివాసగృహంలో కొంచెం ఆడంబరంగానే జరిగింది చిరంజీవి మిత్రులూ, శ్రేయోభిలాషులు మాత్రమేగాక, ఆయన మామగారు అల్లు రామలింగయ్యకూడా వచ్చి చిరంజీవికి శుభాశీస్సులందచేశారు.

పుట్టినరోజున అందరూ ఆడంబరమైన దుస్తులు ధరిస్తారుకాని చిరంజీవి మాత్రం నల్లని పైజామా, నల్లటిలాల్చీ వేసుకున్నారు! 'ఇదేమిటి?' అని అడిగితే 'ఐ లైక్ బ్లాక్' అన్నారు తన సహజమైన చమత్కారంతో. ఆ రాత్రి ప్రొద్దుపోయేవరకూ డిస్కో, సాంగ్స్ కేసెట్స్‌లో

### కొలను బ్రహ్మానందరావు

మంచి వస్తూంటే సామాయి చిరంజీవిహుషారుగా డ్యాన్స్ చేస్తూనే వున్నారు. ఆయన ఇంటిప్రక్కనే ఆయన బావమరది అల్లు అరవింద్ ఆఫీసుకూడావుంది అక్కడ అరవింద్ చిరంజీవి జన్మదినోత్సవ సంద

—తరువాయి 11 వ పేజీలో

కొత్తకారంతో, చిన్న నటీనటులతో హాస్యముంగా చిత్రాలను రూపొందించటంలో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు రచయిత- దర్శకుడు జంధ్యాలం. ఇప్పుడాయన దర్శకత్వం వహించిన "నెలవంక" చిత్రంలో గుమ్మడి, జె. వి. సోమయాజులు ముఖ్యపాత్రలను ధరించినా, అనేకమంది కొత్తవారినికూడా పరిచయం చేస్తున్నారు.

ఆగస్టు 20 తేది జంధ్యాల హెరాల్డ్ సిమ్స్‌గ్రోవ్‌లో పాత్రికేయులసమావేశాన్ని

## జంధ్యాల నెలవంక

### పరిచయం

ఏర్పాటుచేసి 'నెలవంక' చిత్రనిర్మాణాన్ని గురించి వివరించారు.

కృష్ణాజిల్లా ముక్త్యాల గ్రామంలోని రాజావారికోటలో 45 రోజుల్లో ఈ చిత్ర నిర్మాణాన్ని ముగించారట. ఇంతకన్నా తక్కువ వ్యవధిలోనే నిర్మాణం జరగాల్సింది కాని మధ్యలో వర్షాలవల్ల కొంత అంతరాయం కల్గింది. రెండోభారతం-జె వి. సోమయాజులుగారి గడ్డం అడ్డం వచ్చింది. ఈ చిత్రంలో ఆయన నుసల రహిం పాత్రను ధరిస్తున్నారు. ఆయన

—తరువాయి 11 పేజీలో

'పెళ్ళిచూపిల్లలు' చిత్రంలో నటించిన నరేష్ తమిళ చిత్రరంగంలో బిజీగా వుంటున్న నటుడు. 'పన్నీరుపుష్పంగళ్' అనే తమిళచిత్రంలో మొదటిసారిగా హీరోగా నటించినా, 'రామదండు'

## సురేష్‌కు మంచి గిరాకీ!

చిత్రంలో తొలిసారిగా నటించాడు. దర్శక నిర్మాత ఎం ఎస్. గోపీనాథ్ కుమారుడు సురేష్ గోపీనాథ్ నెల్లూరుజిల్లా గూడూరుకు చెందినవాడు. 'ఇదా ప్రపంచం' వగైరా నాటకాలతో నెల్లూరుజిల్లాలో ప్రసిద్ధి చెందిన రచయిత కన్యశ్రీ తమ్ముడు. కన్యశ్రీ గౌన్నాళ్ళు 'ఆమోరైతు' లో ఉపసంపాదకుడుగా వున్నారు ఇప్పుడు మద్రాసులో వుంటున్నారు. గోపీనాథ్ కొన్ని చిత్రాలకు దర్శకత్వం వహించారు నాగేశ్వరరావు రామారావు శోభనబాబు కృష్ణలతో తెలుగుచిత్రాలను తీశాడు.

ఆయనదగ్గరుండి ఆగస్టు 26 తేది సాయంకాలం వాహినీస్టూడియోలోని మూడవ ఫ్లోర్‌లో కుమారుడు సురేష్ జన్మదినాన్ని జరిపాడు. ఆరోజు సురేష్ నటిస్తున్న తమిళచిత్రం "బ్రహ్మచారిగళ్" షూటింగ్ జరుగుతూంది. సులక్షణ కథానాయిక!

షూటింగ్ బ్రేక్‌చేసినప్పుడు. సులక్షణ కొవ్వొత్తులు వెలిగించగా, సురేష్ కేక్ కట్‌చేశాడు! అందరూ "హ్యాపీ బర్త్ డే టూయూ" అంటూ పాడారు. ○





## ప్రింటింగ్ ప్రెస్సు పునః ప్రారంభం

కొన్ని అవాంఛనీయమైన పరిస్థితులవల్ల మూసివేయబడ్డ ది నెల్లూరు ప్రింటర్సు అండ్ బైండర్సు కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, గౌరవనీయమైన న్యాయస్థానంవారి వుత్తరవులమేరకు తేది 23—8—1982 నుండి పునః ప్రారంభించబడినదని తెలుపుటకు సంతోషించుచున్నాము. మా ఖాతాదారులు. శ్రేయోభిలాషులు గమనించ ప్రార్థన.

ప్రెసిడెంటు.

## కావలెను

కనీసం S S C. చదివి, స్వంత సైకిలు కల్గియుండి, సైకిలు బాగా త్రొక్కగల శరీరదారుఢ్యము కల్గిన 25 సంలలోపు యువకులు పత్రిక పంపిణీదారులుగా పనిచేయుటకు వెంటనే కావలెను. నెలకు జీతం అలవెన్సులు కలిపి రు. 400/-వరకు లభించును. కష్టించి పనిచేయగలమనే ఆత్మ విశ్వాసంగల అభ్యర్థులు ఫోటోతోసహా వెంటనే దరఖాస్తు చేయండి.

హరిణి మార్కెటింగ్‌కాంప్లెక్స్
19-C ట్రంక్‌రోడ్ నెల్లూరు-524 001
(ఆంధ్రా బ్యాంకు పైభాగంలో)

